క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా కోర్టులో సోమవారం నిజామాబాద్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు తాత్కాలిక గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన న్యాయవాది వెంకటరమణగౌడ్, నిజామాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ తాత్కాలిక అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా నియమితులైన రాజు బాధ్యతలు స్వీకరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్‌గౌడ్ వారిని సన్మానించారు. అసోసియేషన్ ప్రతినిధులు వసంత్ రావు, సురేష్, గోవర్ధన్, కృపాకర్‌రెడ్డి, రాజలింగం, రాజారెడ్డి, రాజ్‌కుమార్ సుబేదార్, మానిక్‌రాజ్, ఆశ నారాయణ, పులి జైపాల్, సతీష్, ఉదయ్, కేశవ్ రావ్, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని బాడ్సి గ్రామంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నేతలు, రైతులు క్షీరాభిషేకం నిర్వహించారు. గ్రామాధ్యక్షుడు ఈరమ్మ జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ రవి, నాయకులు నిమ్మల గంగారెడ్డి, లింగం, గొడుగు రాజు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలి



సుభాష్‌నగర్: రైతాంగ ఉద్యమ కమిటీకి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు, రైతుల సమస్యలను పార్లమెంట్‌లో చర్చించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం వారు నిజామాబాద్ ఎంపీ కార్యాలయంలో ఎంపీ పీఏ నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఎస్‌కేఎం ప్రతినిధులు వేల్పూర్ భూమయ్య, వెంకటేష్, దేవరాం, పెద్ది వెంకట్రాములు, గంగాధరప్ప, ప్రభాకర్, గుమ్ముల గంగాధర్, సాయిలు, దేశెట్టి సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలి



సుభాష్‌నగర్: నేటి నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై చర్చించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం వారు నగరంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరలీ కృష్ణవేణి, బట్టు బద్రినాథ్ ఉన్నారు.

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్లు కేటాయించాలి



నిజామాబాద్‌రూరల్: గల్ఫ్ దేశాల్లో ఉన్న కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించాలని కురుమ యువచైతన్యసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్ది రవి కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు దుబాయ్‌లో సోమవారం కురుమ యువచైతన్య సమితి సభ్యులు పోస్టర్లతో నినాదాలు చేశారు. కార్మికులు రాజేశ్వర్, పులి శ్రీనివాస్, లింగదాసు, నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వినాయక్ నగర్ హౌసింగ్‌బోర్డు కాలనీలో సోమవారం శ్రీ విద్యా గణపతి సాహిత్య కళాపీఠం ఆధ్వర్యంలో గురుపూర్ణిమ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ వక్త అనంత కుమారశర్మ ఉపన్యాసం చేశారు. అనంతరం గణపతి అశోక్ శర్మ వారి గురువులను సత్కరించారు. తల్లావఝ్జల మహేష్‌బాబు, రామస్వామిశాస్త్రి, సాప గంగాధర్, చిప్పల లక్ష్మీకాంత్‌శర్మ, స్వప్నరాణులకు గురుపూజ నిర్వహించారు. అనంత కుమార శర్మ, రామస్వామి శాస్త్రి, విపిచందనరావు, జిమ్మగారి ఉపేంద్ర శర్మ, ఓరుగంటి విఠలాచార్య, సాప గంగాధర్, సత్యనంద శర్మ, గోపికృష్ణ, కరుణం కృష్ణారావు, లక్ష్మీకాంత శర్మ, శ్రీనివాస శర్మ, స్వప్నరాగం జీవన సాఫల్య పురస్కారాలు అందుకున్నారు.

ఈ రోడ్డుపై ప్రయాణం నరకమే!

- గుంతలతో అధ్వానంగా మారిన ఖానాపూర్ – కాలూర్ రహదారి
- వర్షపునీరు నిలిచి ఉండటంతో కనిపించని గుంతలు
- ప్రమాదాల బారిన వాహనదారులు



అధ్వానంగా ఉన్న ఖానాపూర్-కాలూరు రోడ్డు



రహదారిపై నిలిచిన వర్షపునీరు

నిజామాబాద్ రూరల్: నగర మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్, కాలూర్‌కు వెళ్లే రోడ్డు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారాయి. వర్షాలకు రోడ్లపై నీరు నిలిచి ఉండటంతో గుంతలు తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

ఇదీ పరిస్థితి..

నగరంలోని ఒకటవ డివిజన్ బైపాస్ రోడ్డు నుంచి ఖానాపూర్, కాలూర్, తిర్మన్‌పల్లి, పాల్దా, జన్నేపల్లి, నవీపేట్‌తోపాటు, గుండారం మల్కాపూర్, అనంతగిరి గ్రామాలకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కానీ రహదారిపై అక్కడక్కడ గుంతలు తేలి ఉండటంతో ఇబ్బందులు పడుతూ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు నిలిచిఉంటుంది. దీంతో వాహనదారులు రాత్రివేళలో ప్రయాణించే సమయంలో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు. గత మూడు రోజులుగా పలువురు ద్విచక్ర వాహనదారులు గుంతల రోడ్డు గుండ ప్రయాణించి ప్రమాదాలకు గురయ్యారు. ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి వెంటనే ఖానాపూర్-కాలూరు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

నగర శివారులోని బైపాస్ రోడ్డు గుండా ఖానాపూర్, కాలూరుకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయం అయింది. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు పట్టించుకోని రోడ్డు మరమ్మతులు చేపట్టి, సమస్యను పరిష్కరించాలి.

–కొర్వ రాజేంద్రప్రసాద్, ఖానాపూర్

మరమ్మతులు చేపడుతాం..

రోడ్డుకు మరమ్మతులు వారం రోజుల్లో చేపడుతాం. మొదటగా గుంతలు ఎక్కడ ఉన్నాయో వాటిని గుర్తించి, పూడ్చివేసి, ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండ చూస్తాం. వారం రోజుల్లో టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌కు రోడ్డు పనులు అప్పగిస్తాం.

–ప్రవీణ్ కుమార్, ఆర్‌అండ్‌బీ ఏఈ, నిజామాబాద్ రూరల్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్క నాటుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

ఇందల్వాయి: ఈ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలు అనువైన చోట నాటి, సంరక్షించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. నానాటికి తరిగిపోతున్న అటవీ సంపదని కాపాడి, గ్లోబల్ వార్మింగ్‌ని తగ్గించే బాధ్యత అందరిపై ఉందన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అన్సాన్‌పల్లి సెక్షన్‌లో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్సాన్‌పల్లి సెక్షన్‌లోని లోలం, ఎల్లారెడ్డిపల్లె గ్రామాల పరిధిలోని 34 ఎకరాల్లో 22 రకాలకు చెందిన 25వేల మొక్కలను నాటడం సంతోషకరమని అన్నారు. నాటిన ప్రతీ మొక్క వృక్షంగా ఎదిగినప్పుడే లక్ష్యం చేరుకున్నట్లని అన్నారు. ఎఫ్‌ఆర్వో రవి మోహన్ భట్, తహశీల్దార్ వెంకట్ రావు, ఎంపీడీవో అనంత్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, నాయకులు సుధాకర్, గుట్ట గంగాధర్, ఆశిష్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అటవిశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ ప్రకటించాలి



నగరంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



సిరికొండ మండల కేంద్రంలో..

సుభాష్‌నగర్: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వెంటనే బీసీ డిక్లరేషన్ ప్రకటించాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి కోడూరు నాగరాజు డిమాండ్‌చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం నిజామాబాద్ ఉత్తర, దక్షిణ మండలాల తహసీల్ కార్యాలయాల ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం తహసీల్దార్లకు వారు వినతిపత్రం అందజేశారు. నాగరాజు మాట్లాడుతూ.. నెలరోజుల్లో బీసీ డిక్లరేషన్ ప్రకటించకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. నాయకులు ఇప్పకాయల కిషోర్, చిన్నకారి నరేష్, మారుతి, సురేష్, చందుపట్ల శ్రీనివాస్, శీల శ్రీనివాస్, సురేష్, శ్రావణ్, హరిప్రసాద్ చారి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మోపాల్ మండలంలో..

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు వెంటనే బీసీ డిక్లరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు రూరల్ అసెంబ్లీ కన్వీనర్ గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ రామేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు గడ్డం సురేష్, నాయకులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామస్వామి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు తహసీల్దార్ రవీందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, బాబురావు, సాయాగౌడ్, శంకర్, గోపి, మహేందర్, ప్రభాకర్, ఒడ్డెన్న, మారుతి, కిరణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

రామాలయంలో అన్నదానం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని న్యాల్‌కల్ రోడ్‌లో గల కోదండ రామాలయంలో సోమవారం రాజరాజేశ్వర పౌర్ణమి అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కొమ్ము సుధాకర్ గుప్త, సంఘ సభ్యులు బెజగం రాజు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో గల శ్రీదేవీ శ్రీభూదేవీ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కల్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు రావుల బ్రహ్మానందం మాట్లాడుతూ.. స్వామి వారి కృపాకటాక్షాలు అందరికీ కలుగాలని, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైతు సమాచారం

నేడు 'పత్తిలో చీడపీడల యాజమాన్యం'పై అవగాహన

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి రైతువేదికలో మంగళవారం రైతులకు 'పత్తిలో చీడపీడల యాజమాన్యం' అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు ఏవో రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30గంటలకు హైదరాబాద్ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా అవగాహన కల్పిస్తారని తెలిపారు. మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సంక్షిప్తం

చంద్రశేఖర్ సంస్మరణ సభ

ధర్పల్లి: మండల కేంద్రంలో సోమవారం సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ధర్పల్లి, సిరికొండ మండలాల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర నాయకులు రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్, నాయకులు దామోదర్, బాబన్న, సాయారెడ్డి, లింబాద్రి, కిషోర్, ఆశిష్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

డిచ్‌పల్లి: మండలంలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు పంచాయతీ కార్యదర్శులు సాధారణ బదిలీల్లో భాగంగా పలు ప్రాంతాలకు బదిలీ అయినట్లు ఎంపీడీవో రవీందర్ తెలిపారు. సోమవారం వీరంతా రిలీవ్ అయి తమకు కెటాయించిన గ్రామాలకు వెళ్లినట్లు తెలిపారు. రంజిత్ (మిట్టాపల్లి తండా), శ్రావణి (దేవనగర్ క్యాంప్), స్టీఫెన్ (దేవపల్లి), సునీల్ (ఘన్‌పూర్), శిల్ప(బీబీపూర్), చంద్రకాంత్ (నక్కలగుట్ట తండా), ఎస్‌కే సలీం (నాకాతండా) బదిలీ అయ్యారని తెలిపారు. అలాగే హరీష్ (మిట్టపల్లి తండా), రమేష్ (ఘన్‌పూర్), ఆనంద్ (దేవనగర్ క్యాంప్), ఎండీ ముతీబ్ అహ్మద్ (దేవుపల్లి క్యాంప్), గౌతమి (బీబీపూర్) బదిలీపై వచ్చారు.

నియామకం

సిరికొండ: గిరిజన జన సమితి జిల్లా అధ్యక్షుడిగా సిరికొండ మండలానికి చెందిన గుగులోతు బాలకిషన్ జాదవ్ నియామకమయ్యారు. సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వినోద్‌నాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు బాలకిషన్‌కు అందచేశారు. నాయకులు మాణిక్ బాబా, భీమ్‌సింగ్‌నాయక్, ఎస్‌పీ నాయక్ పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ఏఎస్సైగా పదోన్నతి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రామరాజుకు ఏఎస్సైగా పదోన్నతి లభించింది. ఈమేరకు సోమవారం మల్టీజోన్–1 ఐజీ ఉత్తర్వులు జారీచేశారు. ఎస్సై గంగాధర్ ఆయనకు స్టార్ తొడిగి అభినందనలు తెలియజేశారు. ఆయన ఇక్కడే ఏఎస్సైగా విధులు నిర్వహించనున్నారు. ఏఎస్సై రమేష్‌బాబు, కానిస్టేబుళ్లు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక



జక్రాన్‌పల్లి / ఖలీల్‌వాడి: జక్రాన్‌పల్లి మాజీ జెడ్పీటీసీ సూర్య సురేష్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాదులో ప్రభుత్వ సలహాదారుడు కె కేశవరావు సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. తన రాజకీయ గురువు కేశవరావు ఆదేశానుసారం పార్టీలో చేరినట్లు సురేష్ తెలిపారు.

జడ్జిని కలిసిన ప్రభుత్వ ప్లీడర్

ఖలీల్‌వాడి: నిజామాబాద్ జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్లీడర్ వెంకట రమణగౌడ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సోమవారం జిల్లా అదనపు జడ్జి కనక దుర్గను మర్యాదపూర్వకంగా కలిశారు. జడ్జి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్‌గౌడ్, పులి జైపాల్ ఉన్నారు.

పురస్కారాల ప్రదానం



నిజామాబాద్ అర్బన్: నగరంలోని అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి గీత భవనంలో సోమవారం శ్రీపాద కళా పీఠం ఆధ్వర్యంలో దాశరథి జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా కవులు మేడిచర్ల ప్రభాకర రావు (సంస్కృత సంరక్షక) కందకుర్తి యాదవ రావు (పరిశోధన రత్న) మేక రామ స్వామి(పుస్తక మనస్వి)పండిత్ కిషన్ రావు దేశ్‌పాండే (గేయ కిరీటీ)ను నిర్వాహకులు పురస్కారాలతో అభినందించి సన్మానించారు. నాటక ప్రయోక్త శ్రీపాద కుమార శర్మ, గణపతి అశోకశర్మ, జనగామ చంద్రశేఖరశర్మ, చిరంజీవాచార్యులు తదితరులు ఉన్నారు.

పాముల సంచారం కలకలం



ఖలీల్‌వాడి: సుభాష్ నగర్‌లోని దక్కన్ గ్రామీణ బ్యాంకు వద్ద సోమవారం రెండు పాముల సంచారం కలకలం రేపింది. మధ్యాహ్న సమయంలో రెండు పాములు ఒకేసారి రోడ్డుపైకి రావడంతో వాహనాదారులు ఇబ్బందులు పడ్డారు. ఓ పాము పైనుంచి వాహనం వెళ్లగా చనిపోయింది. మరొక పాము రోడ్డు పక్కనే ఉన్న ఓ కానిస్టేబుల్‌కు చెందిన యాక్టివా స్కూటీలోకి వెళ్లింది. కొద్దిసేపటి తర్వాత స్కూటీ నుంచి పాము వెళ్లిపోవడంతో వాహనాదారుడు స్కూటీని తీసుకొని వెళ్లిపోయారు. వర్షాకాలంలో పాములు ఎక్కువగా బయటకు వస్తాయని, వాహనాదారులు తమ వాహనాలను పరిశీలించి, తీయాలని పోలీసులు చెబుతున్నారు.

జీవో 10ని రద్దు చేయాలి

నిజామాబాద్‌నాగారం: 65ఏళ్లు నిండిన అంగన్‌వాడీ ఉద్యోగులకు అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపుతూ ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. నగరంలో అంగన్‌వాడీలు చేపట్టిన నిరసన దీక్షలకు సోమవారం వారు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా ప్రధానకార్యదర్శి రామ్మోహన్‌రావు, యూనియన్ సభ్యులు చంద్రకళ, గోదావరి, జగదాంబ, అరుణ, లక్ష్మి, రోజి, సునంద, లక్ష్మీబాయి, శాంతమ్మ ఉన్నారు.

ఆలయాల హుండీ ఆదాయం లెక్కింపు

బోధన్‌రూరల్: పట్టణంలోని శ్రీచక్రేశ్వర ఆలయం, మారుతి మందిర్‌లో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు హుండీ ఆదాయాలను సోమవారం లెక్కించారు. చక్రేశ్వర ఆలయంలో 14.03.2024 నుంచి 22.07.2024 వరకు రూ.1,09,421, మారుతి మందిర్‌లో 07.01.2024 నుంచి 22.07.2024 వరకు రూ.31,525లు హుండీ ఆదాయం వచ్చినట్లు ఈవో రవీందర్ గుప్తా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ కమల, ఈవో రవీందర్, ఆలయ అర్చకులు ప్రవీణ్ మహరాజ్, గణేశ్ మహరా జ్, మహేశ్ పఠాక్, మధుసూదన్, జూనియర్ అసిస్టెంట్ రాములు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా దాశరథి జయంతి





నగరంలో దాశరథి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న న్యాయవాదులు.. సిర్పూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..

ఖలీల్‌వాడి: నగరంలో సోమవారం మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతిని నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బార్ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధ్యక్షుడు జగన్ మోహన్‌గౌడ్ మాట్లాడుతూ.. దాశరథి కవిగా, రచయితగా, హైదరాబాద్ సంస్థాన పోరాటయోధుడిగా, సాహితీకారుడిగా బహుముఖ సేవలు అందించారని తెలిపారు. ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, పరుచూరి శ్రీధర్, మధుసూదన్ రావు, సుదర్శన రావు, ఆశా నారాయణ, స్నేహ, బిట్ల రవి, అరేటి నారాయణ, నిశాంత్, గణేష్ పాల్గొన్నారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్పూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో దాశరథి కృష్ణమాచార్యుల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాకవి దాశరథి జీవితం – కవిత్వం అనే అంశంపై తెలుగు ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి డాక్టర్ కాసర్ల నరేష్ రావు ప్రసంగించారు. అంతకుముందు నిర్వహించిన పద్యాల ధారణ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పద్యపుస్తకాలను బహూకరించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్యామల, ఉపాధ్యాయులు ఉన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో దాశరథి చిత్ర పటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నెలలోపే సీఎంఆర్‌ఎఫ్ అందించేలా కృషి'



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: బాధితులకు భారం కాకుండా సీఎంఆర్‌ఎస్(ముఖ్యమంత్రి సహాయనిధి)కి దరఖాస్తు చేసుకున్న నెలరోజుల్లోపు అందేలా కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్‌కి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మొత్తంలో 50శాతానికి పైగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ పరిధిలో 44 మందికి రూ.11,94,000 విలువైన చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకూ ప్రభుత్వం నుంచి సాయమందేలా తన వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి న్యాలం రాజు, మహిళా మోర్చా అధ్యక్షుడు పంచరెడ్డి ప్రవళిక, పంచరెడ్డి లావణ్య, నాగోళ్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, సాయివర్ధన్, కోడూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌజ్‌లో సోమవారం ఎమ్మార్పీఎస్ ధర్నా కార్యక్రమ కరపత్రాలను జాతీయ అధ్యక్షుడు రమేష్‌కుమార్, నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధనకోసం ఆగస్టు 10న ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి మాదిగలు, ఉప కులస్తులందరు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జిగా గంధమాల నాగభూషణం, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా దల్లా సురేష్, ప్రధాన కార్యదర్శిగా నక్క రాజేందర్, ప్రచార కార్యదర్శిగా సిద్దాపూర్ గంగాధర్, జిల్లా అధికార ప్రతినిధిగా సంగెం కిష్టయ్య, మల్లాని శివ, మాదిగ యువ సేన జిల్లా అధ్యక్షుడిగా మట్టపు దీపక్ మాదిగ, నగర ఇన్‌చార్జిగా శ్రీనివాస్, కో ఇన్‌చార్జిగా ఆర్పపల్లి సుమన్, కార్యవర్గ సభ్యులుగా సుభాస్, రమేష్, గణేష్ నియామకమయ్యారు. రాష్ట్ర నాయకుడు చిరంజీవి, ఉపాధ్యక్షుడు భాగయ్య, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న, నాయకురాలు సుధా మాదిగ, సావిత్రి మాదిగ, తిరుపతి, అజయ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,200	వెండి (కిలో)	92,800
22 క్యారెట్స్	68,450	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	36	50	గాజరుగడ్డ	25	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	25	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
జిర్నినుకాయ	60	90	గోబిగడ్డ	30	50
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	30	30	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	35	50
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	100	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కల్కి-2898 2డీ(తెలుగు) - 1.00, 7.25
స్క్రీన్-2	భారతీయుడు-2(తెలుగు) -10.20 కల్కి-2898 2డీ(తెలుగు) -4.10, 10.40 - డార్లింగ్(తెలుగు)-1.15
స్క్రీన్-3	కల్కి-2898 2డీ(తెలుగు) -10.20 భారతీయుడు-2(తెలుగు)-1.45,10.45 డార్లింగ్(తెలుగు)-7.50

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)-11.00,6.30 కల్కి-2898 ఏడీ(హిందీ)-2.45 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	బాడ్‌న్యూస్(హిందీ)-10.45, 1.50,7.25,10.30 కిల్(హిందీ)- 4.55
స్క్రీన్-3	ట్విస్టర్స్(ఇంగ్లీష్)-10.15 డార్లింగ్(తెలుగు)-1.05,7.00,10.20 జస్ట్ ఏ మినిట్(తెలుగు)- 4.25
స్క్రీన్ -4	డార్లింగ్(తెలుగు)-10.40 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-2.00 7.30 ది బర్త్‌డే బాయ్(తెలుగు)-4.50 పేక మేడలు(తెలుగు)-10.20
దేవి	భారతీయుడు-2 (తెలుగు)
నటరాజ్	క్రైమ్ రీల్ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)